క్లుప్తంగా

బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చిలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను చర్చి పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యుడు జానకి యేసయ్య, కోటయ్య, జగ్గునాయక్, అబ్రహం, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్ : సీపీఐ హుజూర్‌నగర్ మండల కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు గుజ్జుల శంభిరెడ్డి, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన శబరియాత్ర


చుక్కా రామారావు

నడిగూడెం : సాధారణంగా అయ్యప్ప మాలధారులు శబరిమలై యాత్రకు రైలు, బస్సు, లేదా ఇతర వాహనాలలో వెళ్తుంటారు. కానీ అందుకు భిన్నంగా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామానికి చెందిన చుక్కా రామారావు అనే అయ్యప్ప భక్తుడు గత రెండు ఏళ్లుగా అయ్యప్ప మాల ధరించి వందల కిలో మీటర్ల దూరం కాలినడకన వెళ్లి అయ్యప్పను దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా రామారావును గ్రామ అయ్యప్ప భక్తులు, గ్రామ పెద్దలు అభినందించారు.

రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు మృతి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన ఆర్య వైశ్య ఆఫీసర్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) అధ్యక్షుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, విశ్రాంత హెచ్ఎం వి.హనుమంతరావు (79) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య చంద్రకళ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎంతో మంది ఉన్నత చదువుకు కారణమైన ఆయన మరణంపై రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, ఆవోపా సభ్యులు, పుర ప్రముఖులు సంతాపం తెలిపారు.

మంచి నాయకుడిని ఎన్నుకోవాలి

హుజూర్‌నగర్ : అసెంబ్లీ ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలని తెలంగాణ యువ సేన సభ్యుడు దోసపాటి గణేష్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఓటు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నరసింహారావు, నవీన్, రామస్వామి, సుధాకర్, సుందరయ్య, మస్తాన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి ఆలయ చైర్మన్‌గా వెంకయ్య

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్‌గా మండాది వెంకయ్య నియమితులయ్యారు. ఆదివారం గురుస్వామి రావుల ముత్యాలు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన దేవుడు వీరన్నస్వామి

గరిడేపల్లి : బహుజన దేవుడు వీరన్నస్వామి అని బహుజన సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వీరన్నస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు జిలకర రామస్వామి, కొండమీది నర్సింహారావు, యాడవెల్లి కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, సతీష్, ఆంజనేయులు, సతీష్, హుస్సేన్, రాము తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులు ఆదివారం భాగ్యలక్ష్మి ఆటోమొబైల్స్ యజమాని అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 500 మంది మాలధారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, సూర్యారెడ్డి, రంగా, నాగరాజు ఉన్నారు.

పద్మావతిని గెలిపించాలి

మునగాల : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ఎలక బిందు కోరారు. ఆదివారం మండలంలోని మాధవరంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో బూత్‌ల వారీగా ఇంటింటి ప్రచారం చేశారు.

కేసులు నమోదు

హుజూర్‌నగర్ : పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రెండు వర్గాల ఫిర్యాదు మేరకు ఇరువర్గాల వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు.

పథకాలకు బాటలు వేసింది కాంగ్రెస్సే

- హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


గరిడేపల్లి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


హుజూర్‌నగర్ : తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ప్రైవేటు టీచర్లు

పాలకవీడు : అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలకు బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీనేనని, తమ పునాదులపై నిలబడిన బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుందని హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. సాగునీటి లిఫ్టుల నిర్మాణం, రోడ్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం, లింక్ రోడ్లు, ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కట్టించానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందని విమర్శించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రుణమాఫీ, దళితబంధు, బీసీబంధు అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. అవినీతి బీఆర్ఎస్ పాలనను సాగనంపాలంటే హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గుడుగుంట్లపాలెం, సింగారం, యల్లాపురం, సజ్జాపురం, బెట్టెతండా గ్రామాలకు మూసీనది నుంచి సాగునీటి లిఫ్టులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్వీ సుబ్బారావు, మోతీలాల్, జితేందర్‌రెడ్డి, పుట్టూరు నర్సిరెడ్డి, నాగిరెడ్డి, సైదిరెడ్డి, నాగయ్య, నర్సింహారావు, భూపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతుంది

గరిడేపల్లి : డిసెంబర్ 3న రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతుందని, ఈ సునామీలో సీఎం కేసీఆర్ కొట్టుకొని పోవటం ఖాయమని ఎంపీ, కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పొనుగోడులో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని 9 సంవత్సరాలుగా దోచుకున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇసుక, భూమి, గంజాయి కుంభకోణాల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి పేరుగాంచాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి పేదవాడికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టించబోతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, కటికం ఆషారమేష్, వేనేపల్లి చక్రధర్‌రావు, సుందరి నాగేశ్వరరావు, కానుగు హుస్సేన్, బండా నర్సిరెడ్డి, త్రిపురం జయమ్మ, మేకపోతుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తా

హుజూర్‌నగర్ : ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు టీచర్లు తమ సమస్యలను పరిష్కరించాలని ఉత్తమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రైవేట్ టీచర్లని ఆదుకుంటామని అన్నారు. ప్రభుత్వం తరపున హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

అనంతరం లింగగిరి కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమే

- కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్


కోదాడ : భవానీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్


మునగాల : గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మల్లయ్యయాదవ్

మునగాల : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమే అవుతుందని కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి ఉయ్యాల కొండయ్య బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సుంకర అజయ్‌కుమార్, చింతకాయల ఉపేందర్, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి నాగేశ్వరరావు, నాగుల్ మీరా, కోల ఉపేందర్‌రావు, లక్ష్యా నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి

కోదాడ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ జూటా మాటలని, కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి ఇంటికే పరిమితం చేయాలని కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని భవానీనగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు ఉండదన్నారు. ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తుందని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో కోదాడను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీఆర్ఎస్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ, ఎస్‌కె నయీం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నడిగూడెం : మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బందారు గురవయ్య ఆధ్వర్యంలో ఆదివారం కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో లంజపల్లి సైదులు, నాగయ్య, కోటయ్య, నాగరాణి, బుచ్చమ్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, వీరబాబు, కృష్ణయ్య, శ్రీనివాస్, పుల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో పేదలకు సంక్షేమ పథకాలు

కోదాడరూరల్ : బీఆర్ఎస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని కూచిపూడిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్‌నబీ, కాసాని వెంకటేశ్వర్లు, గిద్దె రాజేష్, బాబురావు, కొండా, గంగయ్య, కోటయ్య, నన్నెసాహెబ్, కోటేశ్వరరావు, దశరథ, జానయ్య తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి


హుజూర్‌నగర్ : బీఆర్ఎస్‌లో చేరిన వారితో పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి


గరిడేపల్లి : శానంపూడి సైదిరెడ్డికి బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న సర్పంచ్ కీత జ్యోతి

- హుజూర్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఆ పార్టీ హుజూర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు రాయినిగూడెం, కీతవారిగూడెం, కొత్తగూడెం, వెలిదండ, తాళ్లమల్కాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 గంటల కరెంట్ చాలు అనే వాళ్లు కావాలా.. 24గంటల కరెంట్ ఇచ్చేవాళ్లు, రైతుబంధు ఇచ్చేవాళ్లు కావాలా అని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమంలో అమర వీరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, కడియం వెంకటరెడ్డి, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాశెట్టి శ్రీహరి, ఎరగాని గుర్వయ్య, గుండు గుర్వయ్య, బెక్కం విజయ్, కీత జ్యోతిరామారావు, కుక్కడపు గుర్వయ్య, అంజయ్య, ప్రసాద్, మండవ నాగేశ్వరరావు, నర్సయ్య, వెంకటేశ్వర్లు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో అభివృద్ధి పథంలో గ్రామాలు

హుజూర్‌నగర్ : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గరిడేపల్లి మండలం బొలిశెట్టివారిగూడెం, వెలిదండల నుంచి 20 కుటుంబాలు, నేరేడుచర్లలోని విద్యానగర్ కాలనీ నుంచి 10 కుటుంబాలు, మఠంపల్లి మండలం మంచ్యతండా, మేళ్లచెరువు మండలం యతిరాజపురం తండా, వెల్లటూరు నుంచి 10 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో జూకూరి లక్ష్మయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, చిన్న మల్లయ్య, లింగయ్య, సైదులు వీరయ్య, వీరబాబు, వెల్లట్ల గోపి, వరికళ్ల నరేష్, మలికంటి కోటయ్య, మల్లికంటి నరసింహ, గండారపు పెద్ద హుస్సేన్, మలికంటి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ దళారీ వ్యవస్థ

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ దళారీ వ్యవస్థ ఏర్పడుతుందని హుజూర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని అమరవరంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ వైస్ ఎంపీపీ సింగతల సైదమ్మఆదినారామణ మరో 20 కుటుంబాలతో కలిసి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకురాలు కాసోజు శంకరమ్మ, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, అన్నెం శౌరిరెడ్డి, గురవారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి కొమ్ము రమేష్ ప్రచారం

నడిగూడెం : మండల వ్యాప్తంగా ఆదివారం కోదాడ స్వతంత్ర అభ్యర్థి కొమ్ము రమేష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కోదాడ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, వీరబాబు, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల కష్టాలు తీరుతాయి

- కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి


కోదాడ : పద్మావతికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, నాయకులు

మోతె : కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజల కష్టాలు తీరుతాయని కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి అన్నారు. ఆదివారం మండలంలోని రావిపహాడ్, అప్పన్నగూడెం, సిరికొండ, లాల్ తండా, బీక్యాతండా, రాఘవపురం స్టేజీ, నామవరం, మోతె, హుస్సేన్‌బాద్, రాంపురంతండా, నాగయ్యగూడెం, విభళాపురం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు, నిరుద్యోగులు, కార్మికుల కష్టాలు తీరుతాయన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మహిళలకు చేయూతనిస్తుందని చెప్పారు. 30వ తేదీన అందరూ చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుర్వారెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాత్య నాయక్, సర్పంచ్ అనిత వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ అరుణమ్మ, సామ చిన వెంకటరెడ్డి, వీరన్న, చిరంజీవి, కోట మధుసుదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మోతె : సిరికొండలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి


కోదాడలోని ఆజాద్‌నగర్‌లో ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలి

కోదాడ : కోదాడ అభివృద్ధి చెందాలంటే నిజాయితీగా పని చేసే కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీకి చెందిన సాగు నీటి సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు కోరారు. ఆదివారం ఆయన తన అనుచరులతో కలిసి కోదాడలో పద్మావతికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

మల్లయ్యను ఇంటికి పంపిస్తేనే కోదాడ ప్రశాంతం

కోదాడ : కోదాడను అవినీతికి, అక్రమాలకు, గంజాయికి అడ్డాగా చేసిన కోదాడ ఎమ్మెల్యేను ఇంటికి పంపిస్తేనే కోదాడ ప్రశాంతంగా ఉంటుందని, ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు పారా సీతయ్య, వంటిపులి వెంకటేష్‌లు కోరారు. ఆదివారం కోదాడలోని ఆజాద్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

- బీజేపీ అభ్యర్థి చల్ల శ్రీలతారెడ్డి


కాషాయ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ అభ్యర్థి చల్ల శ్రీలతారెడ్డి

గరిడేపల్లి : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్ల శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కుత్బుషాపురం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి ఆమె కాషాయ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావులేకుండా పరిపాలన కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వినోద్, సైదులు, వాసు, అనిల్, వెంకటేష్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపిస్తే.. మద్యపాన నిషేధానికి కృషిచేస్తా

మునగాల : తనను గెలిపిస్తే కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే సంపూర్ణ మద్యపాన నిషేదానికి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషిచేస్తానని తెలిపారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలను అరికట్టే దిశగా ప్రయత్నిస్తానన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు


రిటైర్డు ఉద్యోగులను సత్కరిస్తున్న సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : కోదాడలోని పెన్షనర్స్ భవన్‌లో విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు జరుపుకుంటున్న కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డు అధ్యాపకుడు మంత్రిప్రగడ భరతరావుతో పాటు మరి కొంత మందిని శాలువాలు, జ్ఞాపికలతో రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్.సీతారామయ్య, వి.శ్రీనివాసరావు, లక్ష్మీనర్సయ్య, రాంబాబు, వరప్రసాద్, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, రఘు, అమృతరెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే అభివృద్ధి సాధ్యం


ప్రచారం చేస్తున్న సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మి

- హుజూర్‌నగర్ సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మి

గరిడేపల్లి : ఎర్రజెండాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని హుజూర్‌నగర్ సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం మండలంలోని కల్మలచెరువు, అప్పన్నపేట, కీతవారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఏకలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు, మండల నాయకులు తుమ్మల సైదులు, బొల్లిపల్లి శ్రీనివాస్, అమలవరపు నాగయ్య, సైదులు, కమలమ్మ, నాగమణి, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించండి

నేరేడుచర్ల: హుజూర్‌నగర్ సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరిబండి ప్రసాదరావు పిలుపునిచ్చారు . ఆదివారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. అసంఘటిత కార్మికులకు అండగా నిలిచేది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు అనంత్ ప్రకాశ్, మండల పార్టీ కార్యదర్శి సిరికొండ శ్రీను, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు, గ్రామ కార్యదర్శి శ్రీధర్, రాణమ్మ, బాబురావు, వెంకటేశ్వర్‌రావు, మురళి, తదితరులు ఉన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని మహాత్మా జ్యోతిరావ్‌పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, క్రాంతికుమార్, రంగారెడ్డి, విశ్వనాథ్, రవీందర్‌రెడ్డి, యూసుఫ్, ఉపాధ్యాయులు అయోధ్య, భరత్‌కుమార్, సతీష్ తదితరులు ఉన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్తు

నడిగూడెం : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మునగాల సీఐ పి.వీరరాఘవులు ఆదివారం సాక్షికి తెలిపారు. మునగాల సర్కిల్ పరిధిలోని నడిగూడెం, మునగాల, మోతె మండలాల్లో మొత్తం 74 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 24 సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 128 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు నడిగూడెంలో 178, మునగాలోల 235, మోతెలో 215 మొత్తం 621 మందిని బైండోవర్ చేసి, కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వెల్లడించారు. రెండు రోజుల్లో సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా కార్డన్ సెర్చ్, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ రోజున సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సును బందోబస్తుగా పెట్టనున్నట్లు తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రవేశ ద్వారాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్ఎంపీ కార్యవర్గం ఎన్నిక

మోతె : మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆర్ఎంపీ సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పొనుగోటి భుజంగరావు ఆధ్వర్యంలో ఆర్ఎంపీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్ఎంపీ సంఘం మండల అధ్యక్షుడిగా లంజపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శిగా మామిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గద్దల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె సుహేల్, కోశాధికారిగా బొల్లికొండ ఘటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మునగాల రమేష్, ఉప్పుల రమేష్, కార్యవర్గ సభ్యులుగా చామకూరి మధు, మురళి, ప్రభాకర్, పెద్ద వీరబాబు, కొండ మధు, గౌరవ సలహాదారులుగా అక్కినపల్లి రవీంద్రాచారి, బొడ్డు గుర్వయ్య, రాము, వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, శంకర్, భద్రయ్యలను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలోని శ్రీశాలమ్మీకంద గోదాదేవి, శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం మూడవరోజు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభి కుషల్, ఈవో ఎంపి లక్ష్మణరావు, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా జ్వాలా తోరణం

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పూలతో అలంకరించారు. పూజారులు వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ జ్వాలా తోరణం వైభవంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు ఆలయానికి చేరుకుని ఆకాశదీపం, కార్తీక దీపాలు వెలిగించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, అధికారులు, ధర్మకర్తల మండలి, పురప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మఠంపల్లి : నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీసీసీ సభ్యుడు భానోతు భాస్కర్‌నాయక్ కోరారు. ఆదివారం మండలంలోని జామ్లాతండా, ఊష్లా తండా తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మఠంపల్లి, రఘునాథపాలెం, పెదవీడు, గుండ్లపల్లి, చౌటపల్లి, బక్కమంతులగూడెంలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.